# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్త సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

| | | |
|---|---|---|
| సంపుటి : 07<br>సంచిక : 8 | **నేపథ్యం:**<br>**భక్తి భావము ఉండి లేకయో నీ దరి చేరితిని** | పుష్య పౌర్ణమి<br>25 జనవరి, 2024 |

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://saimastersevatrust.org/Speeches/Utilizing%20Human%20Life.mp3<br>సద్గురుని చేరిన తర్వాత ఆయన దయ పొందటానికి ఏమి చేయాలో శ్రీ సార్ ఈ సత్సంగంలో చెపుతున్నారు. అందరిలో, అన్ని జీవులలో సద్గురువుని చూడటం అనేది తప్పనిసరి అంతేగాక కొలబద్ద కూడా అని చెపుతున్నారు. |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

భక్తి భావము ఉండి లేకయో నీదరి చేరితిని
దయతో మమ్ము సద్గురు నాథా చూడమంటిని ||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 12 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 17 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 20 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

**భక్తి భావము ఉండి లేకయో నీదరి చేరితిని**
**దయతో మమ్ము సద్గురు నాథా చూడమంటిని ||**

ఎలాగో (కొద్ది పుణ్యం - మంచి ఉండి) నీదరి చేరితిమి.

చేరాక కొత్తవి తగిలించు కోకుండా జీవించాలి. దుర్విమర్శలు, రాగద్వేషాలు మొ ||న పెంట నెత్తిన వేసుకోకూడదు. పెంట ఎక్కడో బయట వేస్తాం కదా! ఇంట్లో పెట్టుకుంటే వాసన కదా! అందువలన దయతో నీవు చెప్పినట్లు ఆచరించే టట్లు చేయి స్వామి ! దయ చూపు స్వామి! అని.

స్వామి అన్ని చోట్ల ఉన్నాడు. మన హృదయంలో కూడా ఉన్నాడు. ఆయనకు ఎప్పుడూ మొర పెట్టుకోవటం. ఆ విషయం దృష్టిలో పెట్టుకోవటం (ఒళ్ళు దగ్గర పెట్టుకోవటం).

- **శ్రీ సుబ్బరామయ్య సార్ (ఉదయ ఆరతి తరువాత సత్సంగం నుండి)**

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఓం శ్రీ సాయిరాం

**"భక్తి భావం ఉండి లేకయో నీదరి చేరితిమి"** ఈ హారతి వాక్యంలో మాకు "భక్తిభావము ఉండటమో, లేకపోవడమో ఉంది" అని ఒప్పుకుంటూనే "నీ దరి చేరితిమి" అని మాత్రం సద్గురునికి చెప్పుకుంటున్నాము.

సద్గురుని దరి చేరుట అంటే భౌతికంగా సద్గురు సన్నిధిని చేరడం కావచ్చు, లేదా సద్గురు చరిత్ర ద్వారా వారి గొప్పతనాన్ని, ఇతరుల అనుభవాలను స్మరించుకొని వారిని ఆశ్రయించడము అయినా కావచ్చు. సద్గురుని భౌతిక, ప్రత్యక్ష సాంగత్యం కానీ, పరోక్షంగా వారి మహిమ దివ్య స్థితి అనుభవం అయ్యే అనుభవాలతో వారి దరి చేరుట కావచ్చు. ఏ రీతిన అయినా సద్గురుని సాంగత్యం, **దరికి చేరిన తరువాత వారి సన్నిధిని ఎలా వినియోగించుకుంటామో, ఎలా సద్గురుని ఆశ్రయిస్తామో, దరిచేరిన మనము సద్గురు దారిలోనే, ఆశ్రయంలోనే ఉంటున్నామా? ఎలా ఉండగలము? అనేది మనకు మనము ఎప్పటికి అప్పుడు తరచి చూసుకోవలసిన ప్రశ్న.** ఇది మన "భక్తిభావము" పైన, "సద్గురుని పై మనకు గల శరణాగతి" పైన ఆధారపడి ఉంటుంది. పూర్వపుణ్యం వల్లనే సద్గురుని దరిచేరుతాము అని ఎందరో మహాత్ముల మాటలు, వారి వద్ద వివిధ సన్నివేశాల వలన ప్రస్ఫుటం అవుతాయి. తల్లిపై బెంగతో ఇంటికి వెళ్ళ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

దలచిన విజయానందునితో **"నీ పూర్వ పుణ్యం వల్ల మాత్రమే ఇచ్చటకు చేరావు, తల్లిపై మమకారం విడిచి వాడాలో మౌనంగా ఉండు. సర్వగతుడైన ఈశ్వరునిపై మనసు నిలుపు. వాడాలోని దొంగలు సర్వము దోచుకుపోగలరు జాగ్రత్త"** అంటారు. అలానే శ్రీ భరద్వాజమాస్టర్ తో శ్రీ రాఖాడిబాబా "నీ పూర్వ పుణ్యము, తండ్రి ఆశీస్సులు చాలా గొప్పవి. నీకు ఈ రోజు ఈ అనసూయదేవి ఒడిలో నిద్రించే అనుమతి లభించింది" అంటారు.


అనుక్షణం మిశ్రమ కర్మలు చేసే మనం బాబా చెప్పిన "మామిడి పూతలాగా రాలిపోకుండా ఉండాలి" అంటే భగవద్గీతలో ఉదహరించినట్లు **"దేవ ద్విజ గురు ప్రాజ్ఞ పూజనం శౌచమార్జవం, అహింసాచా శారీరక తపముచ్యతే" మొ|| పుణ్య కర్మలను ప్రత్యేక ప్రయత్నంతో చేయమని** శ్రీ సార్ హెచ్చరిస్తారు. తల్లిదండ్రుల పుణ్యం కూడా బిడ్డలకు చెందుతుందని అందుతుందని చెప్పడంలో మనం చేసే పుణ్య కర్మలు మనకే కాక సామూహిక ఉద్ధరణకు, సద్గురు సాంగత్యానికి చేరే వారధిగా ఉపయోగపడి "సద్గురువనే దివ్యజ్యోతి-దీపశిఖ మన జీవన సాగరంలో లభ్యమోతుంది" అని మహాత్ముల వాక్యాలు తెలుపుతాయి. **సద్గురుని దరికి చేరగానే అంతా అయిపోయిందా? అంటే కాదు అని శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజు చెప్పిన ఏడు వాక్యాలు సరి చూసుకోవాలి అని శ్రీ సార్ చెబుతారు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సద్గురువనెడి మంచి నౌక లభించినవారు :

1. అనుభవమనెడి కౌపీనమును బిగించి
2. అహంకారమను మిక్కుటమైన బరువును పారవైచి
3. సంకల్పములు, వికల్పములనెడి అలల నుండి తప్పించుకుని
4. విషయాసక్తి అనెడు తీవ్రమైన వానదెబ్బ నుండి కాపాడుకుని
5. ఆత్మబోధ యనెడు బల్ల కట్టునందుకుని
6. వైరాగ్యమనెడు చేతులతో నెట్టుకొనుచు
7. శ్రద్ధా, సామర్థ్యములపై తేలుచూ

నన్ను పొందగలరు అని.


సామాన్యంగా భక్తి అంటే మన భావాలూ ఇలా ఉంటాయి: సద్గురుని స్మరణతో మన కోరికలు నెరవేర్చుకోవడం కష్టాల నుండి బయటపడే సాయం సద్గురు చేస్తారు, కనుక ఆయన స్మరిస్తే కష్టాలు తీరుతాయి, లేక రావు. సుఖముగా కోరికలు తీర్చుకుంటూ జీవించుటకు కాకపోతే సద్గురుని ఆశ్రయించడం సద్గురుని దరి చేరడం ఎందుకు? మనకు చదువు ఉద్యోగము, మంచి ధనము నలుగురిలో మంచి పేరు ఇతరులలో గౌరవము, చక్కటి జీవనము కదా అందరము కోరుకునేది. సద్గురునిపై


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

భక్తితో ఇవి అన్ని సమకూరుతాయనే కదా ఆయన దరి చేరినది. అలా అనుకుంటే భక్తి భావం ఉండి, లేకయో అంటున్నారు. మనకి భక్తి భావం ఉంది సరే, మన భక్తి భావము సరి అయినదో కాదో అన్నది సరిచూసుకోమని ప్రేరేపిస్తున్నారు, హెచ్చరిస్తున్నారు. పూర్వపుణ్యం వల్ల, సద్గురు కృప వల్ల దరి చేరిన మనం సద్గురు సాంగత్యంలో నీకు భక్తి భావం ఉందా? అని తరచి చూచుకోమని హెచ్చరిక కూడా ఈ హారతి వాక్యంలో చెబుతున్నారు.

భక్తి అంటే **"భగవంతునిపై అనన్యమైన ప్రేమ"** అని భగవద్గీతలో భక్తుని లక్షణాలు వివరణ చూస్తే **"భక్తి అంటే భగవంతుని సర్వగతునిగా - చూడటము - ఆరాధించడం"** అని తెలియగలదని భక్తీ యోగము లోని ఈ శ్లోకాల వివరణ తెలుపుతుంది :

**అభయం సత్త్వసంశుద్ధిః జ్ఞానయోగవ్యవస్థితిః ।**
**దానం దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయస్తప ఆర్జవమ్ ॥ 1 ॥**
**అహింసా సత్యమక్రోధః త్యాగః శాంతిరపైశునమ్ ।**
**దయా భూతేష్వలోలుప్త్వం మార్దవం హ్రీరచాపలమ్ ॥ 2 ॥**
**తేజః క్షమా ధృతిః శౌచమద్రోహో నాతిమానితా ।**
**భవంతి సంపదం దైవీమభిజాతస్య భారత ॥**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ।**
**నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥**
**రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్ ।**
**ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి ॥**


శ్రీ మాస్టారు సాయి ప్రబోధామృతంలో సద్గురుని దరి చేరేది ఎప్పటికీ మన కష్టాలు కోరికలు తీర్చుకోవడం కోసమే అని, అదే భక్తి అనుకుంటే పొరపడ్డాము అని సద్గురుని పట్ల భక్తి సద్గురుని ఆశ్రయించడం పట్ల అవగాహన క్రమంగా కేవలం చాక్లెట్లు కోరే పిల్లల స్వభావం నుండి, తీపి పదార్థం ఇవ్వడంలో పెద్దలు ఆశించే మార్పు వైపుకు వెళ్ళినట్లు, సద్గురుడు మన నుండి కోరేది ఏమిటి? సద్గురువు మన పట్ల సంతృప్తి చెందే విధంగా జీవించే జీవనము వైపు వెళుతున్నామా? మనకు సద్గురుడు ఇవ్వదలచుకున్నది మాత్రమే తీసుకొని, నేర్చుకునే వైపు నడవాలని చెబుతారు. కష్టాలు కోరికలు అసలు ఎందుకు కలుగుతాయో, వాటికి పట్టని స్థితికి సద్గురు తత్వాన్ని, స్మరణను ఆధారంగా అవగాహన-అనుభవం పొందాలని చెబుతారు. అంటే **శ్రీకృష్ణమాచార్యులు గారు "పురుష మేధం" గ్రంధంలో చెప్పినట్లు సద్గురుని ఆలంబనగా జీవించే జీవిత విధానం (సద్గురుని నుండి ఏమి పొందవచ్చు అనే భావన) - కృష్ణుడి పట్ల అక్రూరుడు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**యాదవులు మొదలగున వారి అనుభవం నుండి, సద్గురుని ఆశ్రయంగా జీవించే జీవన విధానం వైపు (ఏ రీతి వారి ఆదేశాలకు అనుగుణంగా జీవించగలము, వారి పట్ల అనన్యమైన ప్రేమ - భక్తి భావం కలిగి ఉండడం, ఎలా విశ్వరూపుడైన సద్గురుని సేవలో ఎరుకతలో లీనమవడం) మొదలగు అనుభవాలతో, గోపికలకు కృష్ణుడి పట్ల గల అనుభవం, వివేకానందుడు విశ్వం-గురు రూపంగా దర్శించి సేవచేయుట పట్ల కనబరచిన వంటి జీవన విధానం వైపు మరలాలని చెబుతారు**. శ్రీ జ్ఞానేశ్వర్ మహరాజ్ ముందు చెప్పిన సద్గురు ఆశ్రయానికి, భక్తి భావమునకు భగవద్గీతలో గల వివరణకు, ఈ మహాత్ముల వాక్యాలు మార్గదర్శకత్వంగా ప్రతిబింబిస్తాయి.


ఈ ఎరుకతో మన భక్తి భావం స్థిరం కాలేదు అని తెలుసుకున్నాక, హారతి వాక్యంలో "భక్తి భావము ఉండి లేకయో నీ దరి చేరితిమి" అని, అయినా "దయతో మమ్ము సద్గురునాథా చూడమంటిమి" అని వేడుకుంటున్నాము. **మన భక్తి స్థిరం కాలేదని సద్గురుని ఆశ్రయించుటలో ఆలంబనకు-ఆశ్రయించడంకు మధ్య కొట్టుకులాడుతున్నామని తెలుస్తూ ఉండడంతో, మరింతగా "దయతో మమ్ము సద్గురునాథా చూడమంటిని" అని వేడుకుంటాము. దయతో చూడడం అంటే మన భక్తిని దృఢం చేయమని మనవి అన్న ప్రార్థన అందులో కనబడుతుంది.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

దాసగణు మహరాజును పోలీసు ఉద్యోగం నుండి మాన్పించి, లౌకిక సాంగత్యం నుండి తన ఆశ్రయం, కథాశ్రవణం ఇచ్చి క్రమంగా అనన్య భక్తి వైపుకు లాగారు. హారతి పాటలు వ్రాయించుకొని సద్గురునిపై భక్తీ, విశ్వాసములను దృఢం చేసినట్లు మనకు కనబడుతుంది. “పోయే వాళ్లను పోనిచ్చేదే కదయ్యా” అన్న క్యాటగిరిలో పడే అశ్రద్ధ నుండి బయటకు తీసి మన శ్రద్ధ మందగించినప్పుడల్లా చురకలు వేస్తూ “ఎక్కడో ఉండి నాయనా అంటే సరిపోతుందా”, అని రమాదేవి గారిని, “తాకీదులు పంపమంటావా” అని ఒంగోలు పద్మ గారిని శ్రీ స్వామి గొలగమూడి రప్పించుకున్నట్లు “మొండి ఎద్దులచే సేద్యం చేయించే” స్వామి దారిలో మనం ఉంచుకునే దయ చూపమని ఈ నిత్య ప్రార్ధనలో రోజూ ఆ ప్రార్ధన హృదయపూర్వకంగా చేస్తూ, శ్రద్ధ-భక్తులతో ప్రార్థించుకునే విధానమే ఈ హారతి పాట.


రోసిరెడ్డి తాతగారికి లాగా “పంట చేను వదిలి పరిగ ఏరుకుంటావా” అన్న స్వామి ఆశ్రయంలాంటివి ఇచ్చే రీతి మన జీవన విధానాన్ని ఉద్ధరించమని, అట్టి దయ చూపుటకు తగినట్లు జీవించే బోధను, అవగాహనను ప్రసాదించమని ప్రతిరోజూ మన స్థితిని ఆయనకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

విన్నవించుకుంటూ, ఆ భావంతో జీవిత విధానం అభ్యాసం చేయగల మార్గంలో మనను నడిపించమని ఈ మహాత్ములను సద్గురుని ప్రార్థిద్దాం!

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ

**ప్రసాదు ఇలా చెప్తున్నాడు:**


ఒకసారి విజయవాడ నుంచి గొలగమూడి కి పినాకిని ఎక్స్ప్రెస్ లో బయలుదేరాడు. ప్రయాణంలో ఏవేవో ఆలోచనలు స్వామి మీద మనసు లగ్నమే లేదు. సుమారు ఒంగోలు కి ముందర సార్ దగ్గర నుంచి ఫోన్ వచ్చింది. సారు ఒక స్వామి భక్తుడు కి జరిగిన సంఘటన చెప్పి ఈ సంఘటన ఈ లీల ఏ బుక్ లో రాశాము? అని చెప్పి అడిగారు. నేను రెండు పుస్తకాల పేర్లు చెప్పాను. సారూ అట్లా కాదు ఏ పుస్తకంలో ఉందో చెప్పాలి, చెప్పమన్నారు. నాకు గుర్తు లేదు సార్ అని చెప్పాక సార్ ఫోన్ పెట్టేసారు. తర్వాత నుండి నా మనసంతా కూడా స్వామి లీలలతో నిండిపోయింది. ఆ లీలాస్మరణతో శుభ్రమైన సార్ దర్శనము, వెంకయ్య స్వామి దర్శనం చేసుకున్నాను. ఈ విషయం చాలా స్వల్పంగా ఉన్నా సార్ నా యొక్క


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మనసులో ఆలోచనలు, స్వామి స్మరణ లేకుండా గొలగమూడి వస్తున్నది గమనించి ఫోన్ చేసి స్వామి మీద లగ్నం అయ్యేటట్లు మనసును మార్చారు సర్వజ్ఞులు అయిన శ్రీ సార్.


ఒక సంవత్సరం జూన్ జూలైలో సుబ్బరామయ్య సార్ నాతో మన చిన్న పుస్తకాలలో ఒక్కొక్క లీల ఒక లైను రెండు లైన్లలో వ్రాసి పొందుపరచమన్నారు. అలాగైతే మనకి ఎవరైనావారి అనుభవం చెప్పినప్పుడు వాటిని పొందు పరచామో లేదో చూసుకోవడానికి ఉపయోగపడుతుంది అని చెప్పారు. ప్రసాదు అట్లానే ప్రతి చిన్న పుస్తకము లోని లీలలు ఒక లైను రెండు లైన్లు వ్రాశాడు. ఒకరోజు ఆ వ్రాసిన దాన్ని రివ్యూ చేస్తూ ఒక లీల గురించి వ్రాసినది సరిగ్గా లేదని ఇంకా నువ్వు వ్రాయబడలేదు అని చెప్పి ఆ పుస్తకం సార్ తమ దగ్గర పెట్టుకున్నారు. దాని తర్వాత సార్ ఎప్పుడూ దాన్ని ఉపయోగించినట్లు లేదు. ఆ లీలలను చదివి వాటిని ఒకటి రెండు వాక్యాలలో పొందు పరుస్తున్నప్పుడు ప్రసాద్ కి స్వామి మీద భక్తి భావం పెరిగింది. ఆ భక్తి భావంతోనే స్వామి ఆరాధనకు ఆగస్టు లో హాజరయ్యాడు. అంటే సార్ ప్రసాద్ మనసులో భక్తి ఎంత మటుకు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఉన్నది, దాన్ని ఎలా రగులు కొలపాలి అనేది చూసి దానికి తగిన అసైన్మెంట్ ఇచ్చి పెంపొందించారు.

**సాయి శ్రీ సార్ తనను సరైన మార్గంలో ఎలా పెట్టారో, భక్తి - విశ్వాసాలను ఎలా సరి చేస్తూ వచ్చారో ఇలా పంచుకుంటున్నాడు:**


సాయి జాబ్ లో చేరాక మెస్ లో తినేవాడు. అచ్చట ఎక్కువ కారం వేయటంతో అప్పటి వరకు కొద్ది సంవత్సరాలుగా నియమంగా స్వీట్ తినని సాయి తినేటప్పుడు కారం తగ్గటానికి అన్నట్లు స్వీట్ కలుపుకొని తినేవాడు. చాల రోజుల తరువాత స్వీట్ తినటం వల్ల కారం కోసమే కాక స్పెషల్ గా కూడా తినాలనిపించేది, అందులోనూ ప్రతి స్వీట్ ప్రత్యేకంగా ఉండేది. నియమ పాలన సడలటం వల్ల అప్పటి వరకు తనపై తనకు, సద్గురు రక్షణపై గల విశ్వాసము సడలి ప్రతి చిన్న విషయానికి ఎక్కువగా ఆలోచించేవాడు. డబ్బులు (ATM)బ్యాంకు నుండి తీయాలంటే 3000 రూపాయలా లేక 4000 రూపాయలా అని ఆలోచిస్తూ ఏ ఛాయిస్ కైనా ఇబ్బంది కనబడేది. **శ్రీ సార్ తో చెప్పుకుంటే "శ్రీ వెంకయ్య స్వామికి మొదటి ఆలోచన ఏది వస్తే అది చేస్తాను - నీదే పూచి స్వామి" అని చెప్పుకొని మొదటి ఆలోచన ఏది వస్తే అది చేసేయ్!** అని చెప్పారు. అది దివ్యౌషధంగా పని చేసి ఎంతో తేలిక


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చేయటమే కాక స్వామి పై విశ్వాసాన్ని పెంచి శరణాగతిని ప్రసాదించింది అని తర్వాత తెలిసింది. అట్టి దివ్య స్థితి గల శ్రీ సార్ కి శతకోటి ప్రణామములు.


మరో సారి అనారోగ్యంగా ఉన్నప్పుడు డాక్టర్ ల వద్దకు వెళ్ళగా చిన్నతనంలో జరిగిన ఆపరేషన్ కు ఫాలో అప్ గా ఒక సర్జికల్ ట్రీట్మెంట్ చేయాలి అని శ్రీ దర్గాస్వామి వారి ఆదేశం మేరకు చెన్నై లో చేయించు కోవటం జరిగింది. అప్పటి వరకు స్వామి సన్నిధిలో శ్రీ సార్ వద్ద, గొలగమూడి లో ఉండి చెన్నై వెళ్లి ఆపరేషన్ చేయించు కోవటం జరిగింది. చెన్నై వెళ్ళాక ఆపరేషన్ ముందు శ్రీ స్వామి వినాయకుని తొండము - హనుమంతుని తోకతో దర్శనం ఇచ్చి తోకతో ఆశీర్వదించారు. ఆ ఆశీస్సులతో ఆపరేషన్ చక్కగా జరిగింది. ఆపరేషన్ అయిపోయిన తరువాత 7 డేస్ అక్కడ హాస్పిటల్ లో రెస్ట్ గా ను check అప్ తో ఉండాలి అంటే ఉన్న రోజులు అవి. సహజంగా బయట తినకుండా ఉంటున్న సాయి అచ్చట పాలు త్రాగితే మంచిది అని త్రాగేవాడు. పగలు నిద్ర పోవటంతో రాత్రి నిద్ర సరిగా పట్టేది కాదు. అంతా బాగుగానే ఉంది అనే భావంతో శ్రద్ధ తగ్గి సాయి ఆలోచనలు కూడా స్వామి - బాబా పై ఆలోచన తగ్గి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి


ఇంద్రియలోలత్వపు ఆలోచనలు తిరిగేవి. **ఈ మార్పు సాయి పూర్తిగా గమనించ లేదు శ్రీ సార్ వద్ద నుండి ఫోన్ వచ్చే వరకు.** చిత్రంగా 2 / 3 వ రోజు శ్రీ సార్ ఫోన్ చేసి సాయి వాళ్ళ అమ్మ గారితో “సాయి ఎలా ఉన్నాడు? అని అడిగి అమ్మా ! మీరు తిరిగి దమ్మపేట వెళ్ళేటప్పుడు తప్పక గొలగమూడి లో కార్ లో వచ్చి అయినా - ఆగి అయినా వచ్చి స్వామి దర్శనం చేసుకొని వెళ్లిపొండి స్వామి కి కృతజ్ఞతగా, ఇక్కడ నిద్ర చేయలేకుంటే” అని చెప్పి పెట్టేసారు. అప్పటి నుండి - ఈ విషయం విన్నప్పటి నుండి సార్ - స్వామి స్మరణకు వచ్చి సాయి అంతర్ - బహిర్ పరిస్థితులలో ఎంతో మంచి మార్పు వచ్చింది. సాయికి పాలు అరగడం లేదు - పడటం లేదు అని ఎరుక కలిగి పాలు త్రాగటం మాని వేయటం, ఒక డాక్టర్ పగలు పడుకుంటే రాత్రి ఏమి నిద్ర పడుతుంది అని పడుకున్నప్పుడే వచ్చి హెచ్చరించడం తో పగలు మెలుకువగా స్వామి స్మరణ - అమ్మ తో సత్సంగంలో గడుపుతూ రాత్రి హాయిగా నిద్ర పట్టడం జరిగింది. తిరుగు ప్రయాణంలో 3 రోజులు స్వామి - సార్ సన్నిధిలో ఉంచుకొని తరువాత నెల రోజులు దమ్మ పేటలోని సమయము కూడా సద్వినియోగం చేసుకునేలా చేసి మరల గొలగమూడి లో కొద్ది రోజులు స్వామి సార్ సన్నిధిలో గడిపేట్లు చేసారు. ఇలా ఎప్పుడు సార్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

- స్వామి స్మరణ మళ్ళుతూ ఉన్నా హెచ్చరించి - తగు మార్పు రప్పించి సరి చేయటం మొండి ఎద్దుల సేద్యగాడు అయిన శ్రీ సార్ కే చెల్లింది. శ్రద్ధ మందగించినప్పుడల్లా హెచ్చరించి పటిష్టం చేయటం సదురు శ్రీ సార్ కృప.

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

16-July-2005

- యాంత్రికము లాంచనప్రాయము కాని పూజ చేయాలి. ఆయనకు ప్రతిదీ మొరపెట్టుకోవాలి.
- ప్రతి ఒక్క లీల విశ్లేషించి అర్థం చేసుకోవాలి. అది ఎలా జరిగిందో, అలానే ఎందుకు జరగాలో ఇవన్నీ ప్రశ్నించుకుంటుండాలి.
- "ఋణానుబంధాలు తీరనిదే ఆత్మ జ్ఞానం కోసం ప్రయత్నం చేయరాదు" అన్న మాస్టారి మాట మాధవ దాస్ చరిత్రలో ప్రస్ఫుటంగా కనబడుతుంది.
- స్వామి చెప్పిన మాట ఆచరణలో పెట్టడానికి determined గా మనం ఒక్క అడుగు వేస్తే ఆయన పది అడుగులు మన వైపు వేస్తాడు. మన



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

ప్రయత్నం తప్పనిసరిగా చేస్తూ స్వామిని రోసిరెడ్డి తాత వలె ప్రార్థన చేయాలి.

- మన యొక్క సిన్సియర్ ప్రయత్నాలు మరియు మనసులోని బాధ సాయిబాబాకు తెలుసు!
- స్వామి చెప్పిన పని చేస్తుంటే బలహీనతలన్నీ ఆయన తీసేస్తారు.
- పని ఎగ్గొట్టాలనిపించింది అని ప్రసాద్ సార్ కి చెబితే “అది తప్పని అలా చేయకూడదు మరియు ఇప్పుడు ధర్మంగా ఉంటే జీవితమంతా హాయిగా ఉంటుంది" అని చెప్పారు.
- సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ సాధించటం! ధర్మం! ధర్మం! మనస్సుని జాగ్రత్తగా ధర్మ మార్గంలో నడిపించాలి.
- పదిమంది పని ఇచ్చినా చేయగలిగేటట్లు ఉండాలి మరియు చేయాలి ఎందువలన అంటే అది సాయిబాబా పని కాబట్టి!

24-July-2005

- పిల్లలు వృద్ధిలోకి రావాలంటే డబ్బులు సంపాదించడం ఆస్తులు కూడ పెట్టడం కాదు! తృప్తి శాంతి ఆనందాలతో జీవించడం!!



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


- ధర్మం తప్పకుండా ఉంటే మనకే కాదు మన పిల్లలకు కూడా ఆనందంగా ఉంటుంది.
- తీవ్ర ప్రయత్నం చేయాలి. భూమి నుండి చంద్రమండలంలోకి వెళ్లే రాకెట్టు భూ కక్ష్య దాకా ఎంత ఇంధనం కావాలో అంత ఇంధనం భూ కక్ష్య నుండి చంద్రమండలంలోకి వెళ్ళటానికి కావాలి.
- ఒకే చూపు ఉండాలి! గురువు! గురువు! అంతే అదే చూపు ఉండాలి.
- స్వామికి తీవ్రంగా చెప్పాలి. తిట్టు అరువు ఆయనకి చెప్తే అన్నీ చేస్తాడు.
- భయము, ఆందోళన, దుఃఖము ఉన్నాయంటే స్వామి మీద విశ్వాసం లేనట్లే!
- అంతయు మన మేలునకే!
- మనకిచ్చిన పని బాగా చేయాలి. ధర్మం బాగా నెరవేలిస్తే స్వామి మన బలహీనతలన్నీ తొలగించేస్తాడు.
- కఠోర నియమపాలన చేయకుండా ఊరికే అలా అనుకున్నాను స్వామి అంటే అక్కడే ఉండు అని అంటారు ( పునరపి జననం పునరపి మరణం).


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

- అనుభవం (ఎక్స్పీరియన్స్) వస్తే ఆయన మీద ఉండే భక్తి విశ్వాసాలు వేరుగా ఉంటాయి.
- సార్ కి వచ్చిన స్వప్న దర్శనం: నటరాజ్ బాబా గారు ఉప్పు కొన్నాం అని వచ్చారు. సార్ ఆయనతో అడ్వాన్స్ ఇస్తాను ఎక్కువగా తీసుకురండి అంటే ఎంత కావాలంటే అంత ఇస్తారన్నారు ఆయన. ప్రక్కన చూస్తే పది అడుగుల శేష పాన్పు మీద విష్ణుమూర్తి మౌల్డింగ్! అక్షరాలతో మాల వేసి ఉంది. ఒకవైపు "శ్రమతో సేవ" - "సేవతో కైవల్యం" అని రెండవ వైపు వ్రాసి ఉంది.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

### 24-11-2000 సాయి శివకి: మితాహారము- నిజమైన భక్తి

గొలగమూడి

24-11-2000


చిరంజీవి సాయి శివ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలగవలెనని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయటం. 3.00 రూ కవరు పంపావు అది లాభమే, తెల్ల కాగితాలు ఎందుకు దొరా? ఎంత తింటే మితాహారమూ ప్రక్కన మరొక్కరు చెప్పటం కష్టం. **ఎంత వరకు తింటే ఆకలి**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**తీరి ఇంతకు ముందు కంటే హుషారుగా పని చేయగలుగుతామో అది మితం అంటారు మాష్టారు. అన్నం తిన్నాక భుక్తాయాసం వుండకూడదు, పడుకోవాలి అనిపించ కూడదు** అని చెప్పేవారు.

మనలను సాయి యుద్ధానికి పంపారు. చక్కగా యుద్ధం చేయాలా లేక ఆయనను స్మరిస్తూ ఉండాలా? **రోజులో ఒకటి రెండుసార్లు పది నిమిషాలు కడ్డీలు వెలిగించి కష్ట సుఖాలు ఆయనకు చెప్పుకోవటం ఒకటే కాని, మిగిలిన కాలం అంతా మన చదువే మనకు ధ్యేయం కావాలి. అనవసర బాతాకానీలు చేయటం తప్పు.** అనవసర భక్తి పుస్తకాలు చదవరాదు. చదువు పూర్తి అయితే deep గా చదవవచ్చు. ఆలోచించవచ్చు. ఇప్పుడు సాయి మనకిచ్చిన పని మాత్రమే మనం నెరవేర్చడం ఒక్కటే మన ధ్యేయం అవ్వాలి. అప్పుడు సాయి మనలను మెచ్చుకుంటారు. అట్లా కాకుండా ఆయన కధలు చదువుతుంటేనే ఆయన సంతోషించే వాడు అయితే ఆయన రాజకీయనాయకుల కంటే హీనమని చెప్పాలి.


నీ సెమినార్స్ లో గానీ, ఏ కార్యక్రమాలలో నైనా నీ శక్తినంతా వినియోగించి కృషి చేస్తూ ఉండు. సాయి భక్తి తగ్గి పోయింది అనుకోకు. **భక్తి అంటే ఏమిటి ? పూజ, పూలు, నైవేద్యాలు, స్తోత్రాలు హారతులా? కానే కాదు. అర్జునునకు శ్రీ కృష్ణుడు భోదించినదే నిజమైన భక్తి. Fight like a**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**true warrior. మనలను కూడా అదే చేయమంటున్నారు. సత్యం, ధర్మం తప్పవద్దన్నారు. ధర్మం అంటే ఏమిటి ? ఎవరి ధర్మం వారు నెరవేర్చడమే!**!

నీవు విదార్ది ధర్మాలు పాటించాలి కానీ భక్తుని లక్షణాలు కాదు. నీ చదువు పూర్తి అయ్యాక పూజలు, హారతులు, పారాయణులు. Not now. **నీవిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే బుద్ధి కుశలత అనుగ్రహించు తండ్రి అనే ఒకే ఒక ప్రార్ధన మాత్రమే (చేయవలసినది). అన్ని జీవులలో ఆయనే ఉన్నాడనే భావం మరచిపోకుండా నడచుకోవటం.** అయ్యో ఇలా చేసానే అనే మనస్తాపం రాకూడదు. ఎదుటి వాడి ప్రాప్తం అలా ఉండి బుద్ధి పుట్టించాడని dashing గా పోతూ వుండాలి. అంతే కాని చిన్న చిన్న విషయాలను అతిగా పట్టించుకోకు. మన ధ్యేయం చదువు. పరీక్షలు. **దృష్టి సాయి మీదే పెట్టి సాగి పోతుండు. అది తినాల ఇది తినాల అనే మాటలకు fruits & fruit juices మాత్రమే solution.** Room mates ను గూర్చి పట్టించుకోకు. Room mates ఎక్కువగా వుండకుండా మీరిద్దరే ఉండేటట్లు చూసుకో.


**ఆయనను మెప్పించెందుకే నేను చదువుతున్నాను అనే ఒక్క భావం ఎల్లప్పుడూ మరచిపోకుండా ఉండు. Seminar అయి పోగానే ప్రక్క దోవ పోకుండా నీకు నీవే ధ్యాస నిలుపు కోవాలి. విధ్యార్ది లక్షణాలు నిత్యం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**మననం చేస్తుండు.** శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలి అని ప్రార్థిస్తూ.

**మితాహారం, జీర్ణ వస్త్రం, కాక దృష్టి, బకధ్యానం – విద్యార్థి లక్షణాలు**

మీ పె. సుబ్బరామయ్య.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## లక్ష్మి గారి కి : సత్సంగం నిర్వహించే విధం, గర్వం లేకుండడమంటే

గొలగమూడి

పూజ్యులైన లక్ష్మిగారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు.


**మీ లెటరులో గురుభక్తి కలిగి ఉండాలని, శిష్య ధర్మాలను వివరించమని అడిగారని తలంచుచున్నాను. గురువు ఎడల భక్తి కలిగి ఉండడము గురుభక్తి.** గురువు అంటే పిల్లల చేత సిగరెట్లు తెప్పించుకొని వారిముందే సిగరెట్లు తాగేవారు గురువులని భావించడం పొరపాటు. ఇలాంటివే మరెన్నో చేస్తున్నారు ఈనాటి జీతాల గురువులు. అయితే శ్రీ మాష్టారు కూడా మా చేత సిగరెట్లు తెప్పించుకొని మా ముందే తాగేవారు కదా ! శ్రీ మాష్టారు ఆచరించి చూపిన దానిలో కోటివంతు కాదు కదా ఇంకా తక్కువ భాగమైనా ఆచరించని వారిని గురువులని తలచకూడదు. **గురువంటే విశ్వచైతన్యమే తానన్న అనుభవజ్ఞానం గల్గిన మహనీయుడు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**మన శరీరం పై ఎక్కడ చీమ పారాడినా మనకు తెలుస్తుంది. అట్లాగే ఈ విశ్వంలో ఎక్కడేమి జరుగుతున్నా వారికి తెలుస్తుంది. అట్లాగే జరిగి పోయినది, ఇక జరగబోయేది తెలుస్తుంది. మన శరీరం మీది చీమను మనం వదిలించుకోవాలంటే చేతులతో అనేక ప్రయత్నాలు చేయాలి. విశ్వంలో ఎక్కడేమైనా వారి సంకల్పంతో చేయగలవారే నిజమైన గురువు. గురువులు అజ్ఞానం పోగొడతారట. ఎవరికి పోగొడతారు? నాలాగ తిని నిద్రపోయేవాళ్ళకా? తగిన విధంగా కృషిచేసి వారి కృపను పొందిన వారికి అజ్ఞానం పోగొడుతారు. అంతేగానీ అందరికీ కాదు.**

**రెండవ పదం - భక్తి. భక్తి అంటే ఏమిటో భగవద్గీతలో ఒక అధ్యాయమంతా అదే పేరుతో చెప్పబడింది. "అద్వేష్టా సర్వభూతానీ" -** నేటి కలికాల వేషాలే గాక ఈ గుణాలు కూడా అలవర్చుకోవాలట. శ్రీ స్వామి వారు, శ్రీ సాయి, శ్రీ మాష్టారు ఈ వేషాలు వేసుకోలేదు. సంపూర్ణమైన భక్తి యోగం అంతా వారి ఆచరణలో తొంగి చూచింది. మనం ఆ భక్తి యోగాన్ని ఆచరిస్తేనే ఆ పదమునకు కొంతైనా న్యాయం చేకూర్చగలుగుతాము. ఈ ఆచరణలో నీవు బికారివి కావద్దు. నీ భావన ముఖ్యం అన్నారు శ్రీ మాష్టారు. గనుక ఎవ్వరూ భయపడనక్కరలేదు.

**నిజమైన గురుతత్వమంటే భగవంతుడేనన్నమాట. ఈ భగవంతుని గూర్చి నిరంతర చింతన చేస్తూ మనసులోనికి చెత్తను చేరనీయకుండా జాగ్రత్త వహిస్తే ఆ విశ్వగురుడు మన మనసులో ఇంతకు మునుపే పేరుకొని యున్న చెత్తను తగల పెట్టేస్తారు. నిరంతరం పరుగులు పెట్టి ఎక్కడ ఎక్కడ ఉండే చెత్తను పోగేసుకొని తనకు చుట్టుకోకుండా మనసు పరి శుభ్రంగా**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**ఉమ్ముకోనేందుకు అనంత కోటి మార్గాలలో కొన్ని** నమకము, చమకము, పురుష సూక్తం, శ్రీ సుక్తము, అన్ని సుక్తాలు, పూజ, స్తోత్రములు, **పారాయణ, నామస్మరణ, ధ్యానం.** ఇవన్ని ఏమి చెబుతున్నాయి ? ఇవన్ని ఇందుగలడందులేడని సందేహము వలదు అన్న ప్రహ్లాదుని వాక్యానికి ప్రతిరూపాలు. అష్టోత్తర మైనా, శతనామాలైనా ఆ విశ్వ చైతన్యాన్ని వివరిస్తూ వర్ణిస్తూ ఉంటాయి.

నిర్గుణం, నిష్కలం, నిత్యం, నిర్వికల్పం, నిరంజనం అయిన ఆ విశ్వగురుని భావన చేస్తూ మనసును నిర్బంధించకుండా కదిలించడమే. కదలికే లేకుంటే గట్టెక్కామన్నమాటే. బోటురాయి మీద అద్దంపెట్టి చూడడమంటే ఇదేనని శ్రీ మాస్టారు చెప్పేవారు.


**గనుక గురువంటే విశ్వచైతన్యమని భక్తి అంటే, భక్తియోగ ఆచరణని తెలుసుకొని క్రమంగా అభ్యాసం చేయడమే. అలాంటి అభ్యాసానికి సత్సంగం, సద్గ్రంథపఠనం ఎంతో ముఖ్యము.** సత్సంగంలో మాట్లాడడం బాబా మనకిచ్చిన పని. దాన్ని చక్కగా నిర్వర్తించి బాబా గారిని మెప్పించాలి. అప్పుడే మనం "మీరెక్కడుంటే అక్కడ సత్సంగం చేయండి, అదేనాకు లక్షలిచ్చినట్లు" అన్న శ్రీ మాస్టారి మాటను మనం ఆచరించినట్లవుతుంది. నాకు వ్రాసేపని ఇచ్చారు. మీకు చెప్పేపని ఇచ్చారు. వాటిని మనం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సక్రమంగా చేయడమే మన డ్యూటీ. అదే గురు భక్తి, నాకు గర్వం వస్తుందేమో నేను ఆ పని చేయను లేబ్బా అనడం గురుభక్తి అవుతుందా? గర్వం మనలో చేరకుండా చూచుకోవాలి. అది ఎవరికి వారే చూచుకోవాలి. ఎదుటి వారు ఏమన్నా మనకు లెక్కలేదు.

మాష్టారు చాలా గర్విష్టి అన్నవారు లేకుండా పోలేదు, నా ముందే అన్నారు. అసలు గర్వమంటే ఏమిటో ఆ అన్నవారికి తెలిసి చావదాయె! మనమేమి చేస్తాం. బషీర్ బాబా గారిని కుర్చీలో కూర్చో బెట్టి తాను చాపపై కూర్చున్నారే, అదే వారి ఆచరణలోని గర్వరాహిత్యం.

ఒంగోలులో గాలి శేషగిరిరావుగారు ఉపన్యసిస్తుంటే, మాష్టారిని బలవంతం మీద కుర్చీలో కూర్చోబెడితే కాదనక కూర్చున్నారు. కానీ తనకు సుఖంగా ఉందని అందరితో పాటు నేలపై కూర్చున్నారు, ఆ తర్వాత. శ్రీ గాలి శేషగిరిరావు గారు చాలా గొప్ప వక్త. వేలమందిని మంత్ర ముగ్దులను చేసే వాగ్దాటి. అలాంటి మహనీయుడు శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించి మేము వాచస్పతులము మీరు అనుభవైకవేద్యులు అని వారి పుట్టినరోజు పండుగ సభలో శ్రీ మాష్టారి పాదములకు నమస్కరించారు.


**ఇట్లాగే అహంకారమంటే ఏమిటో, నిరహంకారమంటే ఏమిటో వారి దగ్గర నేర్చుకోవాలి. అవసరమైనప్పుడు నిర్భయంగా తగిన సమాధానం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**చెప్పాలి గానీ అవతలివారు అహంకారము అనుకొంటారని మాట్లాడకుండా ఉండకూడదు.** ఒక అధికారితో "నేను చక్కగా నా డ్యూటీ చేస్తున్నానో లేదో నిర్ణయించే అధికారం బాబాకొక్కరికే ఉంది", అన్నమాట వారి నోటిగుండా వచ్చినప్పుడు - ఈయన చాలా గర్విష్టి అని ఆ ఆఫీసరు అనుకుంటే నష్టమేమైంది. అలా అనరనుకో (శ్రీ మాష్టారు అన్నమాట) అప్పుడు మాష్టారు ఆ ఆఫీసరుకు భయపడినట్లే మరి. “అభయం సత్వ సంసుద్ధి:” అన్న గీతావాక్యము ఆచరించినట్లు అవుతుందా? అభయం అంటే భయం లేకుండా ఉండుట గదా! గనుక గర్వం మనకు ఉందో లేదో బాబాకు తెలుసు.

సత్సంగంలో ప్రతి విషయము వివరించుకోవడం చాలా అవసరం. ఎవరైనా దానిని సవరించే స్వేచ్ఛ మనం వారికిస్తుండాలి. వారు చెప్పే సద్భావాన్ని మనం తీసుకోగలగాలి, మనం చెప్పే దానిలో సరైన భావం రాకుంటే. సత్సంగంలోని అలాంటి వారి చర్యకు మనం అభినందించాలి. అది గర్వం లేకుండడమంటే అని నా భావం, మీరేమంటారు?

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య


**——— సద్గురు దేవా శరణం శరణం ———**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గస్వామి

## సార్ సత్సంగం

5:55 నిమిషాల నుండి 8:45 నిమిషాల వరకు:

https://www.youtube.com/watch?v=hXBjPSgQV08

సార్: వినేది ఎప్పుడూ అంటే!

వేణుగోపాల్ గారు: అంటే ఎప్పుడైనా వింటామనే కదా సార్!

సార్: ఎప్పటికైనా వింటామని ఎప్పటికో ఎన్ని జన్మలకో! ఈ జన్మకు కాదు!

వేణుగోపాల్ గారు: అయినా వింటామనే కదా సార్!

సార్: వింటుండ్ల అయితే! ఆయన మూస పోసిన దాకా అంతే! కరిగించి మూసపోసినదాకా వింటూ ఉంటాం! ఎప్పుడైనా వింటాం అయ్యా! వినే లోపల ఎన్ని జన్మలకి మరలా తయారు చేసుకుంటాం?

వేణుగోపాల్ గారు: పోద్ది సార్! **ఇన్ఫినిటీ** జన్మలకి పోతుంది సార్!

సార్: (నవ్వుతూ) ఆ ఇన్ఫినిటీ జన్మలకి పోద్ది! ఇన్ఫినిటీ జన్మలంటయ్యో!

శివరత్నం : మళ్లీ మానవ జన్మేనా ఇంకా?

సార్: ఏమయినా రావద్దు ఇప్పుడు చేసిన దానికి! క్రింద జన్మలన్నీ వస్తూండలా !


వేణుగోపాల్ గారు: వింటాం సార్!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

సార్: వింటావ్! ఎపుడైనా వింటావులే! వినేది ఎట్లా అనేదానికి మన వార్తాలాపంలో చెప్పినాడు. వినడం ఎట్లా ఆయన చెప్పిన మాటను వినేది ఎట్లా? మొట్టమొదట సాత్వికత పెరగవలెను. బల్ల గుద్ది చెప్తాడు ఆయన. తమోగుణము, రజోగుణము సాత్విక గుణము ఈ మూడు గుణాల్లో ముందు సాత్విక గుణము పెంచుకోవాలా! ఎట్లా పెరగద్ది? ఆయనే చెప్పినాడు మహనీయుడు! మనకు ఒక పెద్ద గ్రంథము ఆధారం అన్నమాట! సాత్వికత పెరిగే దానికి మొట్టమొదట శాస్త్ర శ్రవణము! శాస్త్ర పఠనము! ప్రతిరోజు సత్సంగము ఏదో ఒక పుస్తకం చదువుకో! శాస్త్ర షట్కమ్ అక్కర్లేదన్నాడే? అక్కర్లేదంటే వాళ్ళందరి చేత ఎందుకు చదివించటమూ! సాయిబాబా అక్కర్లేదు అన్నాడు? మంచిదే! అక్కర్లేదు అంటే అంత మంది చేత చదివించినాడు కదా అయ్యా! దీక్షితులను వదిలిపెట్టినాడా? మీరందరూ పోయి సత్సంగం చేయండి రా ఆడ! అవన్నీ చెప్పించుకోండిరా! అని ఎందుకు మాట్లాడినాడు?

వేణుగోపాల్ గారు: మాస్టర్ గారు ఏమో సత్వ గుణానికి “తద్విద్ధి ప్రణిపాతేనా” శ్లోకం ఒకటే అని చెప్తారు సార్ !



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

సార్: "తద్విద్ధి ప్రణిపాతేనా" అనేది కూడా ఉంది. దీంట్లోనే ఆయన సత్వగుణం చెప్పినటు వంటి గుణాలు ఎట్లా వస్తాయి అంటే శాస్త్ర శ్రవణము, అక్కడికి వెళ్లిన తర్వాత గురువు గమ్మున ఉంటాడా?

వేణుగోపాల్ గారు: మీరే చెప్పారు కదా సార్ గురువు చెప్పినట్టు చేయాలని!

సార్: అదే! గురువేం చెప్పినాడు? ఈ పుస్తకం తీసుకొని ముందు చదవరా అంటాడు !

వేణుగోపాల్ గారు: అప్పుడు అవన్నీ వస్తాయి.

సార్: అవన్నీ వస్తాయి.

శివరత్నం: ఆహార శుద్ధి కూడా చెప్పారు కదా సార్ !


సార్ : ఆ! శాస్త్ర శ్రవణము, శాస్త్ర పఠనము (చదవాలి వీడు), తరువాత ఆహార శుద్ధి, గురు సేవ, గురు సాన్నిధ్యం, సత్సంగము చంపేసినాడయ్యా! ఇవన్నీ పోతే పోతాయి **గురువు ఎక్కడున్నాడు అయ్యా నా మోహాన! వెంకయ్య స్వామి పోయి సమాధిలో కూర్చుండనే! అంటే ఏ జీవికి సేవ చేసినా గురువుకే చెందుతుంది అనే భావన పెట్టుకో! యద్భావం తద్భవతి !**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## మహాత్ముల వాక్యాలు

సాయిసూక్తులు (ఏ ఆత్మజ్ఞాని సూక్తులైనా) కేవలం మనస్సు కర్ధమయ్యే పదజాలమూ శబ్దజాలమూ మాత్రమే కాదు. అవి మహామంత్రాలు, నిరంతర ఆత్మనిష్టయందు నిలిచి యుండే ఆత్మవేత్తల వాక్యాలు అట్టి అతీత తపశ్శక్తిచేత ఉత్తేజితమై యుంటాయి. అందుకే అట్టి ఉత్తమ ఆధ్యాత్మిక పారవశ్యంలో సత్యద్రష్టలనోళ్ళనుండి వెలువడ్డ గనుకనే వేదాలు పవిత్ర మంత్రాలుగా అనాదిగా నిలచాయి. ఖురాను వంటి గ్రంధాలయొక్క విశిష్టతదే. ఆ వాక్యాలకు అర్హులైన హృదయాలపై మనస్సుకు బుద్ధికీ అతీతమైన ప్రభావముంటుంది. మనస్సు, బుద్ధి ఏ ఆత్మనుండి ఉద్భవిస్తాయో అట్టి మూలమైన చైతన్య క్షేత్రంలోనే ఒక విశిష్టమైన జాగరణను కల్గించగలవు. కనుక మహనీయుల వాక్యాలన్నీ శృతులే, శృతులలా ఏర్పడినవే! వాటిని అధ్యయనం చేయడం, మనన నిధి ధ్యాసలను సలుపడం ఆత్మప్రాప్తికావశ్యకం!


సద్గురువులెన్నడూ పరాచికాలాడరని, ఏ బలమైన కారణం లేకుండా వారు మనల్నేమీ 3 ఆదేశించరని గుర్తుంచుకొని వారు చెప్పినట్లు చేసిన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భక్తులు ఎంతగానో సుఖపడతారు. సద్గురు సేవలో యిష్టా యిష్టాలు త్యజించడమే నిజమైన త్యాగము, సాధన!

**"మనుష్యులు వారంతా ఒకరినుంచి యింకొకరు వేరనుకుంటారు. కాని అదే పొరపాటు; 'నేను నీలో వున్నాను. నీవు నాలో వున్నావు'. ఇలా భావన చేస్తుండు. అదే అనుభవమవుతుంది. అల్లాహ్ కానిదేదీలేదు"**

**- సాయిబాబా సూక్తి**



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**